ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

ఆదివారం 14, జూన్ 2026 8 పేజీలు

# ఈ తవ్వకాలకు ఈసీ అనుమతులున్నాయా?

## అధికారిక ప్రొసీడింగ్‌లో ఆధారం చూపలేదు

- పేట ఏజెన్సీలో ఫెల్డ్‌స్పియర్ మైనింగ్
- అసలు స్పెసిఫికేషన్‌లు వెల్లడించరా
- భూగర్భ జలాలకు పెనువిఘాతం కలిగితే ఏం చేయాలి
- పెదవాగు తెగడానికి ఈ తవ్వకాలే కారణమనే అనుమానాలు
- మళ్ళీ ఖమ్మం పాడు చెక్‌డ్యాంకు అతి సమీపంలోనే
- లీజ్ హోల్డర్ పేరుమీదనే ఆర్థిక లావాదేవీలున్నాయా
- తక్షణం సమగ్ర వివరాలు అందించాలంటున్న గిరిజనులు



అశ్వారావుపేట/ప్రభాతవార్త

మండలంలోని ఆసుపాక నారాయణపురం గ్రామాల మధ్యన ఖమ్మం పాడు వాగు సమీపంలో పెద్దఎత్తున "ఫెల్డ్‌స్పర్" ఖనిజ తవ్వకాలు (ఫ్లోరింగ్ కి వాడే టైల్స్ తయారీలోని ముడిసరుకు) భారీ ఎత్తున సాగుతున్నాయి. ఆసుపాక నివాసి మిడియం రాజమ్మ ఎలియాస్ రాములమ్మ అనే గిరిజన మహిళ పేరుతో భద్రాద్రికొత్తగూడెం జిల్లా మైనింగ్ అధికారులు 20 ఏళ్ళకుగానూ ఈ తవ్వకాలకు అనుమతులిచ్చేశారు. ప్రొసీడింగ్ నెంబర్: 578/క్యు/2024 తేది:06.01.2025 ద్వారా కొత్తగూడెం అసిస్టెండ్ డైరెక్టర్ మైనింగ్ వారు ఈ ప్రొసీడింగ్ ఇచ్చారు. సర్వే నెంబర్లు 72/1/71, 72/18 ల్లో 2.270 హెక్టార్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఐతే ఈ ఆర్డర్లోని రెండు రిఫరెన్స్‌ల్లో మొదటిదేమో




2వ పేజీలో...

# మొక్కజొన్న సొమ్ములెక్కడ..

- నివురుగప్పిన నిప్పులా మొక్కజొన్న రైతాంగం...
- పండించిన పంట సొమ్ముకోసం ఎదురుచూపులు...
- తెచ్చిన అప్పులకు పెరుగుతున్న వడ్డీలు

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త

దమ్మపేట మండలంలో కొందరు మొక్కజొన్న రైతుల పరిస్థితి ముందు గొయ్యి వెనుక నుయ్యి అన్నట్టు తయారయ్యింది. లక్షల్లో అప్పులు చేసి పండించిన పంట అధిక దిగుబడి వచ్చిందని ఆనందపడాలో లేక ఆరుగాలం కష్టించి పండించి అమ్మిన పంట సొమ్ములు గత మూడు నెలలు గడిచిన తమ ఖాతాల్లో జమ కాకపోవటంతో బాధపడాలో అర్థంకాని వింత పరిస్థితి మండలంలో నెలకొన్నది. మండలంలో గత ఏడాది వేరుశనగ పంట రైతులకు నష్టం చేకూరటంతో ఈ ఏడాది ఎక్కువ మంది రైతులు వేరుశనగ పంట వదిలి మొక్కజొన్న సాగు చేశారు. అదే అదునుగా భావించిన ఏపీకి చెందిన కంపెనీ సీడ్ కాపీ వెర్షన్(డూప్ కంపెనీ)సీడ్ అందించే ఓ ఆర్గనైజర్ మండలంలో రైతులకు ముందుగానే కొంత పెట్టుబడి సాయం



2వ పేజీలో...

# ఓటు హక్కు.. అత్యంత విలువైనది

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు
- జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్న బీఎల్‌వోలు
- ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలి
- జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసి మీడియా ప్రతినిధులతో ముఖా ముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్




8 లో..

ఖమ్మం జూన్ 13, ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో జర్నలిస్టులకు మంజూరై ప్రింట్ అయిన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అందజేశారు. అంతకుముందు మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ఇంటరాక్షన్ నిర్వహించి

# ఈ తవ్వకాలకు "ఇసి" అనుమతులున్నాయా !?

మొదటి పేజీ తరువాయి..

"ఆన్‌లైన్ ప్రొసీడింగ్ నెంబర్: క్యుఎల్/బిఎడి/ వాస్ఎ11170007 తేది: 17.11.2025" అని సూచించి.,రెండో రిఫరెన్స్ రాజమ్మ అబ్యర్ధన పత్రం తో ముగించారు. నిజానికి ఇక్కడే అసలు కథ మొదలయింది. అదేమంటే 2 హెక్టార్ల విస్తీర్ణం దాటినదాట్లో ఇలాటి ఖనిజ తవ్వకాలు జరిపేప్పుడు కేవలం లీజ్‌హోల్డర్ లేఖ.,దాంతో పాటు మైనింగ్ వారి దయాదాక్షిణ్యాలు మాత్రమే చెల్లుబడి కావు. మధ్యలో కేంద్ర పర్యావరణ శాఖవారి (ఇసిక్లియరెన్స్) అనుమతులు అని వార్యం. ఇసి ప్రొటెక్షన్ ఏక్ట్ 1986 అలానే ఎంఎండిఆర్ ఏక్ట్ 1957 ప్రకారం ఈవిషయం నిర్దేశింపబడింది.

స్టేట్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ అథారిటీ (ఎస్ఈఐఎఎ) వారికి ముందుగా మైనింగ్ ప్లాన్ సమర్పించాలి. ఎంత లోతు తవ్వుతారో.,గ్రౌండ్ వాటర్ టేబుల్‌కి విఘాతం లేకుండా ఏ జాగ్రత్తలు తీసుకుంటున్నారో., ఇలాటి ముఖ్యవిషయాలన్నీ అందులో ఉండాలి. ఈ తర్వాత తదనుగుణంగా ఎసెస్‌మెంట్ జరుగుతుంది. స్టేటలెవెల్ ఎక్స్‌పర్ట్ కమిటీ దీన్ని నిర్ధారిస్తుంది. ఎస్ఈఎసి రెకమెండేషన్స్‌లో టిపిసిబి వారి కాన్సెంట్ టు ఎస్టాబ్లిష్‌మెంట్ (సిటిఈ) (సిటిఓ), తదితర తంతు అనివార్యం. ఇవేమీ లేకుండా మైనింగ్ ప్రొసీడింగ్ చెల్లదు. ఒకవేళ ఈసి అనుమతులు తీసుకోకపోతే అందుకు చట్టపరమైన కఠిన చర్యలుంటాయి. ఐదేళ్ళ జైలుశిక్షతో పాటుగా భారీ పెనాలిటీలు చెల్లించాల్సి వస్తుంది. ఐతే మైనింగ్ వారి ప్రొసీడింగ్‌లో ఈ వివరాలేవీ పేర్కొనలేదు. అంటే ఇసి అనుమతులు ఉన్నాయనా లేవనా అనేది తెలియడంలేదు. ఇంత పెద్ద ప్రాజెక్టని చెపట్టిన పుడు విధిగా ఈ క్లియరెన్స్‌లు తీసుకుని ఉంటారనే అనుకుందాం. అలాంటప్పుడు ప్రొసీడింగ్‌లో చూపకపోతే అది తప్పు అవుతుంది కదా. ఎవరైనా దీన్ని నిలదీస్తే సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. అనుమతి ఉండికూడా ప్రొసీడింగ్‌లో ఉదహరించలేదంటే ఇక్కడే అనేక అనుమానాలు పుట్టుకొస్తున్నాయి. తక్షణం మైనింగ్ వారు ఈ విషయాన్ని ధృవీకరించాలి.

**ఆర్థిక లావాదేవీల వివరాలేమిటి**

ఏజన్సీ కాబట్టి గిరిజన మహిళ రాజమ్మ పేరుతో 20 ఏళ్ళపాటు మైనింగ్ లీజ్ చూపించారు. ఇందులో తప్పులేదు. ఐతే ఈ ఖనిజ వ్యాపారానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలన్నీ ఎవరి పేరుతో జరుగుతున్నాయో కూడా చెప్పాలి. జిఎస్‌టి ఆదాయప్పన్ను తదితర విషయాలు ఖచ్చితంగా లీజ్‌హోల్డర్ పేరుతోనే జరగాలి. అదేవిధంగా జరుగుతున్నదా అనేది ఇక్కడ ప్రధాన చర్చ. దీనిపై లోతైన పరిశీలన చేయాల్సిఉంది. ఇంత పెద్దమొత్తంలో ఖనిజ తవ్వకాలు చేపట్టినవారు ఇక్కడ తేడా చేస్తారా అంటే చెకపోవచ్చు. కానీ ప్రజల అనుమానాలు ప్రజలకుంటాయి కదా. నివృత్తి కావాలి. అనలీమాటకొస్తే తెరవెనుక సూత్రధారులు చెబుతున్నది మరోలా ఉన్నది. అసలింత దాకా తాము ఖనిజాన్ని విక్రయించలేదని., క్వాలిటీ., ధరల్లో అనేక ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయం టున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉన్నది. పెద్దఎత్తున తవ్వకాలు సాగిపోతున్నాయి. 30 అడుగులకు పైగా లోపలికి వెళ్ళిపోయారు. నడి ఎండా కాలంలోనే భూగర్భజలాలు బయట పడ్డాయి. అక్కడికి వెళితేనే కాళ్ళు వణికే పరిస్థితి ఉన్నది. ఎందుకంటే అంతలా ఖనిజాల గుట్టలు తవ్వితీసి ఉంచారు. ఇక్కడి నుంచి అశ్వారావుపేట సమీపంలోనే ఉట్లపల్లి వద్ద గల క్రషర్లో రాళ్ళను పిండి చేయాల్సి ఉంది. కానీ తామింకా ఈ ప్రక్రియ మొదలెట్టలేదంటున్నారు నిర్వాహకులు. మైనింగ్ మాత్రం పెద్దఎత్తున కొనసాగుతూనే ఉన్నది. కాగా గతంలో పెదవాగు ప్రాజెక్టుకు అతి సమీపంలోనే ఈ క్వారీ ఉండటం మూలంగా రిజర్వాయర్ భవిష్యత్తుకే ప్రమాదమనే ఆరోపణలున్నాయి. అప్పటి ఇరిగేషన్ ఇఇ కృష్ణ స్వయంగా ఈ క్వారీ నిర్వాహకులకు అనేకమార్లు నోటీస్‌లు ఇచ్చి తక్షణం ఆపేయాలని చెప్పడం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. స్థానిక ఆయకట్టుదార్లు సయితం ఆందోళనలు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మళ్ళీ ఇప్పుడు అదే మైనర్ మినరల్ యూనిట్ ఖమ్మంపాడు చెక్‌డ్యాంకు అనుకునే నడుస్తుండటం ఆందోళన కలిగించే అంశం. దీనిపై భద్రాద్రికొత్తగూడెం జిల్లా మైనింగ్ వారు స్పందించి.,ఇసి అనుమతులున్నాయో లేదో వెల్లడించాల్సిన సమయం ఆసన్నమైంది.

# మొక్కజొన్న సొమ్ములెక్కడ..

మొదటి పేజీ తరువాయి..

అందించడంతో మండలంలో భారీగా రైతులు మొక్కజొన్న సాగు చేసేందుకు ముందుకొచ్చారు. సదరు కంపెనీ ఆర్గనైజర్ తరుపున మండలంలో దాదాపు 2500ఎకరాలలో మొక్కజొన్న విత్తనాలను అందించింది ఇది గతేడాది కంటే 1000 ఎకరాలు అదనం అనే చెప్పుకోవాలి. రైతులు సంతోషంగా పంట సేద్యం ప్రారంభించి రాత్రనక పగలనక పంటకు కాపుకాస్తూ సమ యానికి పురుగుమందులు పిచికారి చేస్తూ అధిక దిగుబడులు సాధించారు వాస్తవానికి మొక్క జొన్న రైతుల కష్టానికి తగ్గట్టు సదరు కంపెనీ అందించిన విత్తనాలు మంచి దిగుబడినే అందిం చాయి ఇక్కడివరకు అంత సవ్యంగానే సాగింది ఈ ఏడాది మొక్కజొన్న సాగు ఇక పంట కటింగ్ సమయం నుండి రైతుల కష్టాలు ప్రారం భయ్యాయి. పంట కటింగ్ సమయంలో రైతు కూలీల దొరకక మరోవైపు కూలీలకు పెట్టబడికి డబ్బులు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డ రైతాంగం బయట దళారుల వద్ద నూటికి 3 రూపాయిల వడ్డీ లక్షల్లో అప్పులు తెచ్చి ఒక్కో ఎకరానికి 20వేలు వరకు చెల్లించి పంటను కటింగ్ చేయించాయి.పంటను తరలించేందుకు సరిపడ సంచులను సైతం ఇవ్వటంలో విఫలం కాగా కటింగ్ చేయించిన పంటను తరలించేందుకు ట్రాన్స్‌పోటేషన్ లోనూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు చాలా మంది రైతులు తమ సొంత ఖర్చులతో లారీల వద్దకు ట్రాక్టర్ల వద్దకు పంటను తరలించి లారీల్లో లోడు చేయిం చుకున్నారు.

ఇలా ఎన్నోవిఘ్నాలను దాటు కొని తరలించిన పంట సొమ్ములు మూడు నెలలు గడుస్తున్న తమ ఖాతాల్లో జమ కాకపో వటంతో ఏంచేయాలో తెలియని పరిస్థితి నెలకొ న్నది అటు ఆర్గనైజర్ ను గట్టిగా అడగలేక ఇటు ఎరు వుల దూకాలలో తెచ్చి ఎరువుల అప్పులకు ,బయట దళారుల వద్ద తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయని ఎప్పటికీ సొమ్ములు జమ అవుతాయని తమలోతామే ఆవేదన చెందుతున్నారు.

# నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం

## 134 సార్లు రక్తదానం చేసిన తోట రాజేశ్వరరావు

జూన్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం. ఈ సందర్భంగా వరంగల్ మట్టెవాడకు చెందిన తోట రాజేశ్వరరావు ఇప్పటివరకు 134 సార్లు రక్తదానం చేశారు. అంతేకాక తన మిత్రులారా బంధువుల ద్వారా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తుంటాడు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో తన 18 సంవత్సరాలు నుండి ప్రతి ( 90 రోజులు ) మూడు నెలలకు ఒకసారి చొప్పున సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేసి వేలాది మంది ప్రాణాలు కాపాడిన రక్తదాత తోట రాజేశ్వరరావు అని చెప్పవచ్చును. తోట రాజేశ్వరరావు ఆర్య సమాజ కార్యకర్త. మానవసేవే మాధవ సేవగా భావిస్తూ ప్రతి సంవత్సరం జూన్ 14 ప్రపంచ రక్త దాతల దినోత్సవ సందర్భంగా యం జి యం హాస్పిటల్లో రక్తదాన శిబిరం నిర్వహిస్తుంటారు. ఈ శిబిరానికి ముందు వరుసలో ఉంటూ రక్తదానం చేస్తూనే తన మిత్రులారా బంధువుల ద్వారా రక్తదానాన్ని ఇప్పిస్తుంటాడు.



18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వరకు ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చని తెలియజేస్తుంటాడు. ఏది ఏమైనా ఒకరికి దానం, మరొకరికి ప్రాణం అనే కాన్సెప్ట్ తో తన జీవితాన్ని త్యాగం చేస్తుంటాడు తోట రాజేశ్వరరావు. నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవ సందర్భంగా ఎంజీఎం హాస్పిటల్ లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 135 వ సారి రక్తదానం చేయడానికి ముందు వరుసలో ఉంటాడు ఈ తోట రాజేశ్వరరావు. ఎంతోమందికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన తోట రాజేశ్వరరావు నిండు నూరేళ్ళ చల్లగా ఉండాలని కోరుకుందాం.

# ఆపదలో అండగా నిలిచిన దాతలు

ప్రభాతవార్త ఏటూరు నాగారం జూన్ 13 :

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళల లకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న దాతలు వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని కుమ్మరి వాడకు చెందిన సముద్రాల సీత,

వారి కూతురు మరియు బానారి వాడకు చెందిన మహాలక్ష్మి అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుచుండగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన సీనియర్ న్యాయవాది వైద్యుల వెంకటేశ్వర్లు, కందకట్లవేణు, ముక్కెర భిక్షపతి, రవి, వావిలాల చంద్రం,మంతెన బ్రహ్మం,బాలకృష్ణ ల ఆధ్వర్యంలో ఇరువురి కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం ,నిత్యవసర సరుకులు ,1000 రూపాయల నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

# ఆలయంలో హుండీల చోరీ చేసిన దొంగలు

బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 13.



బయ్యారం మండలంలోని రామచంద్రాపురం ప్రధాన రహదారిపై కొలవై ఉన్న గట్టు ముసలమ్మ దేవాలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోని గేట్ల తాళాలను పగలగొట్టి గర్భగుడిలో హుండీలలో సొత్తు అపహరించారు. శనివారం ఉదయం అటుగా వెళ్లిన ఉపాధి కూలీలు ఆలయంలో దర్శనం కోసం వెళ్లగా ఆలయంలో దొంగతనం జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు, ఆకతాయిలు హుండీలను పగలగొట్టి వాటిలోని నగదును కాజేసేందుకు ఇలాంటి పనులు చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.హుండీలలో నగదు ఎంత మేర సొమ్ము అపహరణకు గురైందో ఆలయ కమిటీ ద్వారా సమాచారం తెలియాల్సి ఉంది.ఆలయ ప్రాంగణంలో సిసి కెమెరాలు పనిచెయ్యడం లేదని సమాచారం.ఆలయంలో దొంగతనం జరిగిన విషయం తెలుసుకున్న సిఐ రవీందర్,ఎస్ఐ ప్రశాంత్ బాబు సంఘటన ప్రాంతానికి దొంగతనం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు.ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జోరుగా బెల్ట్ దందా

**పట్టించుకోని అధికారులు**

**మండల కేంద్రంలో విచ్చలవిడిగా అక్రమ మద్యం విక్రయాలు..**

**ఉదయం 6 గంటలకే అమ్మకాలు ప్రారంభం**

దామెర జూన్ 13,ప్రభాత వార్త

మద్యానికి బానిసలుగా మారుతున్న యువత....పోలీస్, అబ్కారీ శాఖల నిర్లక్ష్యంపై విమర్శలు...దామెర మండల కేంద్రంలో అక్రమ మద్యం (బెల్ట్ షాపుల) దందా జోరుగా సాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలు, కాలనీల్లో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నారని చెబుతున్నారు. ఉదయం 6 గంటల నుంచే మద్యం అమ్మకాలు ప్రారంభమవుతుండటంతో యువత మద్యానికి బానిసలుగా మారుతున్న పరిస్థితి నెలకొంది.బహిరంగంగానే అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ పోలీస్ శాఖ, అబ్కారీ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. బెల్ట్ షాపుల కారణంగా కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి బెల్ట్ షాపులను మూసివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# ఈదురు గాలులతో కూడిన వర్షానికి నేలకులిన మామిడి చెట్లు

రాయపర్తి ప్రభాతవార్త జూన్ 13

రాయపర్తి మండలంలోని పలు ప్రాంతాలలో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. రేకుల పైకప్పులు అన్ని లేచి గాలికి దూర ప్రాంతాలలో పడ్డాయి మామిడి చెట్లు వేర్లతో సహా నేలకొరిగాయి ఇంత బీభత్సం సృష్టించిన వర్షంతో కూడిన గాలి చాలావరకు నష్టం చేకూర్చింది. ప్రకృతి బీభత్సానికి నష్టపోయిన బాధితులను రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



# ఫ్రీ ప్రైమరి విద్యను అంగన్ వాడి కేంద్రాలలో అమలు చేయాలి: సిఐటియు డిమాండ్




**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే అమలు చేయాలని ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు దుమ్ముగూడెం ప్రాజెక్ట కమిటీ సమావేశం ప్రాజెక్ట అధ్యక్షురాలు జానకమ్మ అధ్యక్షతన ములకపాడులో శనివారం జరిగింది సమావేశంలో అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ను ప్రవేటికరించే కుట్రలో భాగంగా తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దుర్మార్గమైన చర్యగా ఆమె దుయ్యబట్టారు ఐ సి డి ఎస్ కు తీవ్ర నష్టం కలిగించే విధంగా ప్రీ ప్రైమరీ విద్యను పాఠశాల విద్యలో కలపటం చాలా అన్యాయమని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం 4,000 కు పైగా అంగన్వాడీ కేంద్రాలను వదిలించుకునేందుకు ఇటువంటి నిర్ణయం చేసిందని ఆమె విమర్శించారు ప్రీ ప్రైమరీ విద్యా పేరుతో అంగన్వాడి కేంద్రాలలో ఆనందంగా ఉండే పిల్లలను తీసుకుపోయి ప్రైమరీ పాఠశాలలో పెట్టి వారి కందించాల్సిన పాలు గుడ్లు బాలామృతం బరువులు కొలతలు అందించే సౌకర్యాలు పేద ప్రజలకు దూరం చేయడం దుర్మార్గం అన్నారు అంగన్వాడీ ఆట వస్తువులు అంగన్వాడీ కేంద్రాలకు ఇవ్వాలి అన్నారు అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లో అమలు చేయాలని లేదంటే మరిన్ని పోరాటాలు చేస్తామని ఆమె ప్రభుత్వానికి హెచ్చరించారు అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు ప్రతి నెల ఒకటో తేదీ న జీతాలు చెల్లించాలని ఎన్నికల వాగ్దానం ప్రకారం 18000 జీతం ఇవ్వాలని గ్రాటిటీ చట్టాన్ని అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కారం చేయకపోతే దశల వారీగా మరిన్ని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ నాయకులు సృజన నాగమ్మ నిర్మలా వీరమ్మ కాంతమ్మ భారతి బుల్లి కనక అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్సల కోసం దాతల సహకారం కావాలి



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పెద్ద బండి రేవు గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబం దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది పెద్ద బండి రేవు గ్రామానికి చెందిన మడివి సారక్క అనే నిరుపేద ఆదివాసి కుటుంబానికి చెందిన తలలో బ్లడ్ క్లాట్ అవడంతో కుటుంబ సభ్యులు వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు వైద్య చికిత్సల నిమిత్తం తగినంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో దాతల సహాయం కోసం ఆ కుటుంబ సభ్యులు అర్జిస్తున్నారు సహృదయం కలిగిన దాతలు 8897217451 , 9381344396 నెంబర్లకు సంప్రదించాలని ఆ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆటో కార్మికులకు న్యాయం చేయాలి




**ఇల్లందు అర్బన్, జూన్ 13, ప్రభాతవార్త:**
కొత్త బస్టాండ్ వద్ద ఆటోస్టాండ్ స్థలంలో అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి మోహన్ రావు,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి డిమాండ్ చేశారు.శనివారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో నిర్వహించిన ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.గత 30సంవత్సరాలుగా ఇల్లెందు బస్టాండ్ వద్ద ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆటోస్టాండ్ ను ఏర్పాటు చేసుకొని వివిధ గ్రామాలకు ఆటోలను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు.ఈ స్థలంలో కొక్కు సారయ్య అక్రమంగా షాపు ఏర్పాటు చేసుకోవడంతో ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి ఆటోస్టాండ్ స్థలంలో అక్రమ కట్టడాలను తొలగించాలని,ఆటో కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎల్.ధనంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కాంపాటి కిరణ్ కుమార్,అజ్మీర రవికుమార్,బానోత్ శ్రీను,బానోత్ సకిందర్,మూడు నరేష్,బానోత్ రాజు,జరుపుల లక్ష్మణ్,బానోత్ వీరన్న,సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత ప్రజా ఉద్యమాలలోకి రావాలి

**- పాలకుల మోసపూరిత వాగ్దానాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి**

**- ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్**




**గుండాల, జూన్ 13 ప్రభాతవార్త :**
యువత ప్రజా ఉద్యమాల్లోకి వచ్చి పాలకులు చేస్తున్న మోసపూరిత వాగ్దానాలపై ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శక రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు వాంకుడోత్ మోతిలాల్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని ముత్తాపురం గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) గుండాల మండల ఆరవ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భారత దేశంలో 50 శాతం యువతీ, యువకులు ఉన్నారని ఇందులో సగానికి పైగా యువత, యువకులు ఇంటర్మీడియట్, డిగ్రీ చదువులు చదివిన ప్రభుత్వాలు ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. డిగ్రీ, పీజీ చదివిన విద్యార్థులు నిరుద్యోగులు గా మారి హామాలి, మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీలలో కార్మికులుగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి యువకులకు అనేక వాగ్దానాలు చేసి గద్దెనెక్కారని ఆ తర్వాత వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు.ఈ పాలకవర్గ ప్రభుత్వాలు నిరుద్యోగ యువకుల పట్ల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువతి యువకులు పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన మండల మహాసభలో 17 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, యాసారపు వెంకన్న గడ్డం లాలయ్య, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు తాటి రమేష్, కల్తీ ప్రమోద్, మానాల ఉపేందర్, అరెం రామారావు, ఇసం సుధాకర్, మోకాళ్ళ పోతయ్య, ముక్తి జనార్ధన్, కుంజ వెంకటేష్, మోకాళ్ళ పోతయ్య,ఈసం రమేష్, కల్తీ పగడయ్య, కల్తీ ప్రభాకర్, కల్తీ రాంబాబు, అజ్మీర శరత్,బోర్ర విక్రమ్, ఈసం రఘుపతి తదితరులు పాల్గొన్నారు.




## పోలీసు అధికారులను కలిసిన బెస్ట్ ఫ్రెండ్స్ మిత్రబృందం

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు




స్వీకరించిన భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, భద్రాచలం సరిహద్దు ప్రాంతమైన ఆంధ్రాలో గల ఎటపాక సీఐ వి. కృష్ణ లను బెస్ట్ ఫ్రెండ్స్ మిత్రబృందం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా పుష్పగుచ్చం అందజేసి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల విషయంలో అధికారులు తమ ప్రత్యేకమైన మార్కును చూపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ 14వ వార్డ్ మెంబర్ ఇలమల అశోక్ కుమార్, పద్మశాంతి ఇండస్ట్రీస్ ప్రొప్రైటర్ కోప్పనాతి శాంతారావు, ఎక్సైడ్ బ్యాటరీస్ మల్లాడి చక్రవర్తి, పాంచజన్య సూపర్ మార్కెట్ ఊస శ్రీనివాస్,పవర్ జోన్ బ్యాటరీస్ చల్లంగి దత్తాత్రేయ, చారి గ్రాఫిక్స్ రవి,అకిశెట్టి రాము, జే .కామేష్, డి . నాగరాజు , బి .రమణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూములకు అండగా నిలబడదాం

**ఇల్లందు అర్బన్, జూన్ 13, ప్రభాతవార్త:**



మామిడి గుండాల ప్రాంతంలోని పేద గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను దొరలు, భూస్వాములు ఆక్రమించడం చట్ట విరుద్ధమని పేదలకు అందరం అండగా నిలబడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. శనివారం మామిడి గుండాలలో ఆదివాసి, గిరిజన, పేద రైతులతో అఖిలపక్షం నాయకులు ఎట్టి వీరభద్రం అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీలో అవునూరి మధు మాట్లాడుతూ ఇల్లందు మండలం మామిడి గుండాల ప్రాంతంలో జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో రాఘవేందర్ రావు అనే భూస్వామి మామిడి గుండాల ప్రాంతంలోని అడవులను అధికారాన్ని అడ్డం పెట్టుకొని 3700 ఎకరాలు పట్టా చేయించుకున్నారని తెలిపారు. ఈ అడవిని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పేదలు ఆదివాసీ,గిరిజనులు నరుక్కుని 50 సంవత్సరాలుగా సేద్యం చేస్తూ జీవిస్తున్నారని అన్నారు. న్యూ డెమోక్రసీ ఉద్యమ ఫలితంగా 2800 ఎకరాల భూమిని సీలింగ్ కింద కుటుంబానికి 5 ఎకరాలు చొప్పున పేదలకు పంచుతున్నామని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని, కానీ నేటికీ ఆ భూమికి హద్దులు చూపించలేదని తెలిపారు. మామిడి గుండాల ప్రాంతంలోని ఆదివాసి గిరిజన ప్రజలకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అండగా నిలబడుతుందని, పేదల సీలింగు భూములు నిలబెట్టుకోవడానికి ఐక్యంగా ముందుకు రావాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, చల్లసముద్రం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు,మండల నాయకులు బొగ్గారపు వెంకన్న, కల్తీ సీతారాములు,చింత భాస్కర్ తుడుం దెబ్బ నాయకులు ఈసం కృష్ణ, మంగయ్య, మాజీ సర్పంచ్ తిరుపతి మామిడి గుండాల ప్రాంత నాయకులు జంపయ్య, ఈసం భద్రయ్య, హుస్సేన్,రాందాస్, బాలాజీ, ధర్మ, సువర్ణపాక రాంబాబు, ముక్తి రాజ్ కుమార్, పద్మ,మాధవి,రాజేష్, మోహన్ రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటు...

## - నమ్మకమైన సీనియర్ నాయకుడిని కోల్పోయాం

## - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం టౌన్, జూన్ 13 ప్రభాతవార్త:**



సిపిఐ సీనియర్ నాయకులు పొన్నబోయిన వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటని, ఆయన మరణం అత్యంత బాధాకరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మేదరబస్తీ ప్రాంతానికి చెందిన సీనియర్ నేత పొన్నబోయిన వెంకటయ్య (65) ఇటీవల మృతిచెందగా, శనివారం ఆయన గృహాన్ని కూనంనేని సాంబశివరావు సందర్శించారు. ఈ సందర్భంగా



వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన గాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దశాబ్దాలుగా పొన్నబోయిన కుటుంబం పార్టీ బలోపేతానికి, సిద్ధాంతాల వ్యాప్తికి అందిస్తున్న సేవలను కొనియాడారు. వెంకటయ్య లాంటి నిబద్ధత గల నాయకుడిని కోల్పోవడం విచారకరమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి స్తూ, శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి పార్టీ అన్ని విధాలా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్ బండి నర్సింహా, సిపిఐ నాయకులు, వెంకటయ్య కుమారుడు పొన్నబోయిన కుమార్, స్థానిక నాయకులు లింగయ్య, ఆరూరి వెంకటేశ్వర్లు తదితరులు వున్నారు.

# నిమ్స్‌లో "జేబీ బాలు"కు ఘన సన్మానం

**కొత్తగూడెం, జూన్ 13 ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనార్స్ క్లబ్ జాతీయ అధ్యక్షులు జేబీ బాలు ఘన సన్మానం అందుకున్నారు. రక్తదాన సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి విశేష సేవలందిస్తున్న జేబీ బాలు సేవలను గుర్తిస్తూ నిర్వాహకులు శాలువా కప్పి, స్మారక చిహ్నం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, సామాజిక సేవకులు మాట్లాడుతూ... రక్తదాన ఉద్యమ విస్తరణకు ఆయన చేస్తున్న కృషిని అభినందించారు. జేబీ బాలు మాట్లాడుతూ... "ఇంటికో రక్తదాత" లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదాతలుగా మారడమే కాకుండా, మరో ముగ్గురిని కూడా రక్తదానానికి ప్రోత్సహించాలని కోరారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను



కాపాడే అవకాశం ఉంటుందని, యువత పెద్ద ఎత్తున స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు, రక్తదాతలు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మిడిదొడ్ల నాగేశ్వరరావుకు విప్లవ జోహార్లు

**పాల్వంచ టౌన్, జూన్ 13 ప్రభాతవార్త:**

ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు మీడిదోడ్ల నాగేశ్వర్ రావు నాగేశ్వరావు సంతాప శనివారం పాల్వంచలో నటరాజ్ సెంటర్ లో జరిగింది. ఐఎఫ్టియు ఏరియా కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఈ కార్మిక ఉద్యమంలో కార్మికుల కోసం నిరంతరం కృషి చేశాడని కాంట్రాక్ట్ కార్మికులు కేటీపీఎస్ కార్మికులు, బి టి పి ఎస్ కార్మికుల కోసం అనేక ఉద్యమాలు నిర్మించాడని సింగరేణి కాంట్రాక్టు రంగంలో పనిచేస్తున్న మోటర్ వర్కర్స్ కార్మికుల కోసం రాష్ట్రవ్యాప్తంగా తిరిగి నిర్మాణం చేసిన దాంట్లో ఆయన పాత్ర మరువలేని వారన్నారు. మణుగూరు పరిధిలో కామ్రేడ్ నాగేశ్వరావు అన్న అనేక ఉద్యమాలు నిర్వహించాడని పీడిత ప్రజల కోసం పోరాడిన వ్యక్తిగా కార్మికులకు ప్రజలకు చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తిగా చరిత్ర నిలుపుకున్నాడని ఆయన అన్నారు. ఈ



కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్రం శ్రీను, నాయకులు మల్లేష్ బుర్ర వెంకటేశ్వర్లు రామస్వామి గోపి రమేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

## - టీయుసిఐ జిల్లా కార్యదర్శి గోపాలరావు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 13:**

గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనాలను చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ( టియుసిఐ ) జిల్లా కార్యదర్శి ఏదులపురం గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పంచాయతీ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ సర్పంచ్లు,కార్యదర్శులకు వినతి పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన కనీస వేతనాలను జీవో 6 ప్రకారం రూ 14 వేల నుంచి 18 వేల రూపాయలు చెల్లించాలన్నారు. టియుసీఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని పడమట నర్సాపురం సర్పంచ్ సంఘం లక్ష్మీ కుమారి, అన్నారపాడు సర్పంచ్ భూక్య ప్రసాద్, బేతాళపాడు పంచాయతీ కార్యదర్శి ధారావత్ బాలాజీకి వినతి పత్రాలను అందించినట్లు వెల్లడించారు. కార్మికులందరికీ ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాలు అందజేయాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులను కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వర్కర్స్ గా గుర్తించి పెంచిన జీతాలను వర్తింపచేయాలని



కోరారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల పట్ల ప్రభుత్వం మానవత్వం ప్రదర్శించి పెంచిన వేతనాలను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఉపాధ్యక్షులు రాయల సిద్దు, మండల అధ్యక్షులు నాగు, కార్యదర్శి ధనవంతురావు, నాయకులు ఉబ్బనపల్లి నరేష్, నవీన్, మురళి, రాంబాబు, నరసింహారావు, హరిసింగ్ సక్రు, సురేష్, కైలా తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# భద్రాచలం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్షుడిగా పోకల శ్రీనివాస్, కార్యదర్శిగా చెట్టి జస్వంత్

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** భద్రాచలంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్



క్లబ్ రెండవ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. శనివారం జరిగిన ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో 20 మంది ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కుప్పాల నాగరాజు, గౌరవ సలహాదారులు పూనెం ప్రదీప్ ఆధ్వర్యంలో పారదర్శకంగా కొనసాగింది.నూతన కమిటీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పోకల శ్రీనివాస్ (వి6 న్యూస్ ),కార్యదర్శిగా చెట్టి జస్వంత్(99టీవీ క్రైమ్ బ్యూరో),కోశాధికారి గా లంకా రాజేష్ (రాజ్ న్యూస్),ఉపాధ్యక్షుడు తమ్మల్ల రాజేష్(వై 7 న్యూస్ బ్యూరో),సహాయ కార్యదర్శిగా పోలిశెట్టి రాజు(స్వతంత్ర టీవీ) ప్రతినిధులను ఎన్నుకున్నారు.గత ఏడాది మీడియా ప్రెస్ క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో బాధ్యతలు నిర్వహించిన మొదటి కమిటీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న కొత్త కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో అందరికీ అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి,అధికారులకు తెలియచేస్తూ ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేస్తామని నూతన కమిటీ తెలిపారు.ప్రజా సమస్యలను మీడియా ప్రెస్ క్లబ్ కి తెలియచేయాలని,మీడియా ప్రెస్ క్లబ్ అందుబాటులో ఉంటుంది అని తెలిపారు.

# వైటీసీ శిక్షణా కేంద్రంలో ఉచిత శిక్షణ

## - ఐటీడీఏ పీవో బి.రాహుల్

**భద్రాచలం ప్రభాతవార్త:**



గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైటీసీ శిక్షణా కేంద్రంలో 18 నుండి 33 సంవత్సరాల వయస్సు గల ఎస్టీ యువతీ, యువకులకు మాత్రమే ఉచిత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం కంప్యూటర్ కోర్సు -1 బ్యాచ్ బ్యూటీషియన్ కోర్సు -2 బ్యాచ్‌లు మాత్రమే సీట్లు మిగిలి ఉన్నాయని ఉచిత భోజనం వసతి శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆసక్తిగల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 20వ తేదీ లోగా తమ లగేజ్‌తో నేరుగా వైటీసీ శిక్షణా కేంద్రానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే తరగతులు ప్రారంభమవుతాయని ఆయన అన్నారు.

# సమితి సింగారంలో "సంత" పనులకు శ్రీకారం



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13:**

మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్టీసీ డిపో రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న "సంత" (అంగడి) అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శనివారం అన్ని పనులను సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ దగ్గర ఉండి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల అవసరాలు, మెరుగైన సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ సంతను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో పనిచేస్తూ పంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ పనులు పూర్తయితే గ్రామస్థులకు నాణ్యమైన, తాజా సరుకులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాదాడి రాజేష్, కోలపిన్ని మానస, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎం చారి, ఎండి యాకూబ్ అలీ, బొజ్జా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 15న బీఆర్ఎస్ పార్టీ సమావేశం



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13:**

ఈనెల 15వ తారీఖు సోమవారం ఉదయం 9 గంటలకు మణుగూరు మండలం గుట్టమల్లారంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో పినపాక నియోజకవర్గ స్థాయి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సమావేశం నిర్వహించనున్నట్లు మణుగూరు సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు కుంట లక్ష్మణ్ లు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. పార్టీ సభ్యత్వ నమోదు డ్రైవ్, స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అంశాలపై జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ దిండిగాల రాజేందర్ హాజరుకానున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ఈ సమావేశానికి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, ముత్యం బాబు, నూకారపు రమేష్, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీను, అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ముద్దంగుల కృష్ణ, ఆవుల నరసింహారావు, వేర్పుల సురేష్, రామకోటి, శంకర్, దయాకర్, బోశెట్టి రవి, గుర్రం సుజన్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో కాంగ్రెస్ విజయానికి బీఎల్ఏలే కీలకం

- పినపాక ఎమ్మెల్యే పాయంప్రతి బీఎల్ఏ ఒక సైనికుడిలా పనిచేయాలి
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ షబ్బీర్ అలీ
- ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలి
- డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్13:**



ప్రతి బూత్ స్థాయిలో కాంగ్రెస్ విజయానికి బీఎల్ఏలే కీలకం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం అంబేద్కర్ సెంటర్‌లోని డీవీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పినపాకనియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ ) శిక్షణా శిబిరంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరేయాలన్నారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, ఆ పునాదిని పటిష్టంగా ఉంచడంలో బీఎల్ఓలు, బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, దొంగ ఓట్లను గుర్తించడం, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంలో వారు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి బీఎల్ఏ ఒక సైనికుడిలా పనిచేయాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ షబ్బీర్ అలీ అన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటం బూత్ స్థాయిలో విజయం సాధించినప్పుడే సార్థకమవుతుందన్నారు. ప్రతిపక్షాల కుట్రలు, దొంగ ఓట్లు, డబ్బు ప్రలోభాలను తిప్పికొట్టి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అబద్ధపు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలన్నారు.. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)ప్రక్రియ పూర్తయ్యే వరకు బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి అంశాలను ఫారం6, 7, 8 ద్వారా వెంటనే పూర్తి చేయించాలన్నారు. ప్రతి బూత్ స్థాయిలో 100 శాతం పోలింగ్ జరిగేలా కృషి చేయాలని, పోలింగ్ రోజు ఏజెంట్ల చొరవే పార్టీ విజయాన్ని నిర్ణయిస్తుందని డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న అన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. ఒక అర్హుడైన ఓటరు పేరు జాబితాలో లేకపోయినా నష్టం, అనర్హుడైన వ్యక్తి పేరు జాబితాలో ఉన్నా నష్టమే. అందువల్ల బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి పనిచేసే కార్యకర్తలే పార్టీకి నిజమైన ఆస్తి అని, రాబోయే ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలన్నారు. తొలుత టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ షబ్బీర్ అలీ, డీసీసీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నలు బీఎల్ఏలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, నియోజకవర్గ మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, బీఎల్ఏలు, బీఎల్ఓలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై దాడి ఘటనపై ఆగ్రహం

## - అశ్వాపురంలో భారీ నిరసన ర్యాలీ




**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 13:**

ఖమ్మం నగరంలో ఇటీవల 12 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి, హత్యాయత్నం ఘటనను ఖండిస్తూ అశ్వాపురం మండల కేంద్రంలో గ్రామ ప్రజలు, స్థానిక యువత శనివారం సాయంత్రం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నిందితుడు మహమ్మద్ గౌస్‌కు కఠిన శిక్ష విధించి, ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బస్టాండ్ సెంటర్ నుంచి గౌతమీ నగర్ కాలనీ గేటు వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ చిన్నారులపై జరుగుతున్న దారుణాలు సమాజానికి మచ్చగా నిలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా వేగవంతమైన విచారణ చేపట్టి నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో వివిధ సంఘాల నాయకులు, సభ్యులు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలిక పై జరిగిన దారుణ ఘటన ను నిరసిస్తూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

# గిరిజన సొసైటీల వివాదాన్ని పరిష్కరించాలి

## - ఆర్.మధుసూదన్ రెడ్డి



**పినపాక, ప్రభాతవార్త, జూన్ 13:**

మండల పరిధిలోని దుగినేపల్లి, చేగర్శల గిరిజన సొసైటీల మధ్య నెలకొన్న వివాదాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని శాంతియుతంగా పరిష్కరించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. చేగర్శల గ్రామంలో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సొసైటీ సభ్యులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో దుగినేపల్లి, చేగర్శల గ్రామాలకు ఉమ్మడి గిరిజన సొసైటీ ఉండేదని అనంతరం రెండు వేర్వేరు సొసైటీలు ఏర్పడ్డాయని తెలిపారు. ఇసుక రీచ్ నిర్వహణకు దుగినేపల్లి సొసైటీకి మాత్రమే తీర్మానం ఇచ్చి, చేగర్శల సొసైటీకి ఇవ్వకపోవడంతో వివాదం మొదలైందన్నారు. దీనిపై చేగర్శల సొసైటీ సభ్యులు ఆందోళనకు దిగడం, దీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. చేగర్శల సొసైటీ డిమాండ్లు న్యాయమైనవేనని, తమ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని మధుసూదన్ రెడ్డి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్తులో వివాదం మరింత ముదిరి ఘర్షణలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) పినపాక మండల నాయకుడు చెట్టుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం భూమిపూజ



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13:**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్, మేదర్ బస్తీ, కుంకుడు చెట్ల గుంపు ప్రాంతాల్లో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ పనులకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రహదారి, మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పిరినాకి నవీన్, శివ సైదులు, రహీం పాషా, సామా శ్రీనివాసరెడ్డి, కూరపాటి సౌజన్య, తుపూడి శ్రీను, కురం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఔదర్యం చాటుకున్న అన్నం

**ఖమ్మం అర్బన్,జూన్13(ప్రభాతవార్త):**

అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు ఆర్థిక స్తోమత లేని మృతదేహాన్ని వారి సొంత గ్రామానికి చేర్చి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.ఖమ్మం నగరం సరిత క్లినిక్ సెంటర్ ఏరియాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు చెందిన పూనమల్ల కాంతమ్మ 75 సంవత్సరాలు గత కొంతకాలంగా కూతురు వద్ద గత కొంతకాలంగా నివసిస్తూ దీర్ఘకాల వ్యాధితో మృతి చెందగా సొంత ఇల్లు లేక చిన్న కిరాయి ఇంట్లో బిడ్డ వద్ద ఉంటున్నారుమృతదేహాన్ని ఖమ్మం నుండి స్వస్థలమైన బూర్గంపాడు కి మృతదేహాన్ని తీసుకెళ్లే ఆర్థిక స్థోమత లేక అన్నం ఫౌండేషన్ ని సంప్రదించగా స్పందించిన అన్నం ఫౌండేషన్ మృతదేహం వద్దకు చేరుకొని అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ లో ఖమ్మం నుండి బూర్గంపాడు కి అన్నం ఫౌండేషన్ సొంత ఖర్చులతో తీసుకెళ్లి బూర్గంపాడులో కుమారుడు




శ్రీను ఇంటి వద్ద మృతదేహాన్ని అప్పగించిన అన్నం పౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు ది గాడ్ తెరిసా మహిళా మండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# బడిబాట రేపటి భవితవ్యానికి విజయ బాట

**- పిఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ మల్లెమడుగుకు విశేష స్పందన**

**ఖమ్మం అర్బన్, జూన్ 13(ప్రభాతవార్త):**

పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మల్లెమడుగు లో ప్రధానోపాధ్యాయులు కె సాంబమూర్తి ఆధ్వర్యంలో మే 14 నుండి ప్రారంభమైన బడిబాట కార్యక్రమం కు విశేష స్పందన లభించిందని ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు సైతం మల్లెమడుగు పాఠశాలకు రావడానికి ఆసక్తి చూపుతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సాంబమూర్తి,పిడి బియ్యని కృష్ణయ్య తెలియజేశారు. మల్లెమడుగు పాఠశాలలో చదువుతోపాటు ఆటల్లో రాష్ట్రస్థాయి ఫుట్బాల్ లో ఒక గోల్డ్ , 2 సిల్వర్ , 3 కాంస్య పతకాలు సాధించారని, విశాలమైన క్రీడా మైదానం, ప్రయోగశాల ,కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాల్, రుచికరమైన ఉచిత భోజనం, రెండు జతల బట్టలు, ఉచిత పాఠ్య పుస్తకాలు ,నోట్ బుక్స్, చక్కటి క్రమశిక్షణ కు



మా పాఠశాల నిలయముగా నిలిచిందని వారు తెలియజేశారు. మీ పిల్లల బంగారు భవిష్యత్ కు పి ఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ మల్లెమడుగు పాఠశాల లో మీ పిల్లలను చేర్పించండి వారికి బంగారు భవిష్యత్తు అందజేయండి అనే నినాదంతో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణవేణి, శారద, హేమలత, సుధాకర్, స్వర్ణలత, బ్రహ్మాచారి, దేవమనెమ్మ, వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, అరుణ, సుజాత, బాలమణి, సహదేవ్, రాజకుమారి, జానమ్మ, సోమవారం నుండి ప్రారంభమయ్యే ఈ విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నారు.

# నిందితుడికి ఉరిశిక్ష పడేలి లేదా ఎన్కౌంటర్ చేయాలని నిరసన

**- బాలికకు ప్రభుత్వం మెరుగైన వైద్య సౌకర్యం అందించాలి**

**- బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి**

**రఘునాధపాలెం,ప్రభాతవార్త 13:**

ఖమ్మం నగరంలో గల రాపర్తి నగర్ అపార్ట్మెంట్ నందు మైనర్ బాలికపై అత్యంత దారుణంగా అమానవీయంగా జరిగిన అత్యాచారానికి మరియు హత్యాయత్నం ఘటనకి సంబంధించి ఈ ఘోరానికి పాల్పడ్డ మొహమ్మద్ గౌస్ అనే కిరాతకుడిని ఎన్కౌంటర్ లేదా ఉరిశిక్ష చేయాలంటూ ఈరోజు రఘునాథపాలెం లోని పువ్వాడ ఉదయ్ నగర్ కి చెందిన సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మను దగ్ధం చేస్తూ నిరసన తెలపడం జరిగింది. అదేవిధంగా బాలికకు సరైన వైద్యం అందించాలని అలాగే ప్రభుత్వం ఆకుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఇందులో భాగంగా రఘునాథపాలెం సీపీఐ మండల కమిటీ సభ్యులైనా గుండ్ల అశోక్ ,బత్తుల వెంకటేశ్వర్లు,



నాదెండ్ల పుల్లయ్య, రాంబాయి పాల్గొన్నారు. అలాగే గ్రామం నుంచి పలువురు అయినా వినోద,సామ్రాజ్యం, జమాల్బి, దుర్గా, లక్ష్మీ ౹ సుమారు 20 మందితో నిరసన తెలపటం జరిగింది.

# సుపరిపాలనకు 12 వసంతాలు

**- ఖమ్మం అభివృద్ధికి కేంద్రమే అండ..**

**- ప్రపంచ పటంలో దేశాన్ని శిఖరాగ్రాన నిలిపిన ప్రధాని మోదీ...**

**- మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు**

**ఖమ్మం,జూన్ 13, ప్రభాతవార్త:**

గడచిన 12 ఏళ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో సుభిక్షంగా వర్ధిల్లుతోందని, ప్రపంచ దేశాల ముందు భారతదేశం అత్యంత గౌరవప్రదమైన శిఖరాగ్ర స్థాయికి చేరుకుందని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు ఉద్ఘాటించారు.ప్రధాని నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు చేపట్టి విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం స్థానిక కవేరీ రెస్టారెంట్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ,పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావులు మాట్లాడుతూ. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ, ఖమ్మం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులను పారదర్శకంగా మంజూరు చేస్తోందని, వివిధ శాఖల ద్వారా జిల్లాలో జరుగుతున్న ప్రగతిని ఈ సందర్భంగా వివరించారు.అన్నదాతల ఆర్థిక స్వావలంబన కోసం పీఎం కిసాన్ పథకం కింద జిల్లాలోని 1.43 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి దళారుల ప్రమేయం లేకుండా రూ. 57.36 కోట్లు నేరుగా జమ అయ్యాయి. భూసార పరీక్షల కింద పది వేల మందికి కార్డులు పంపిణీ చేసి శాస్త్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఆయిల్



పామ్ మిషన్ కింద 9,519 ఎకరాల్లో తోటల పెంపకం పూర్తి చేసి రూ. 21.89 కోట్ల సబ్సిడీని రైతుల ఖాతాల్లోకి చేర్చారు. మైక్రో ఇరిగేషన్, పశుసంవర్ధక శాఖ ద్వారా ఎన్ఎల్ఎం పథకంలో భాగంగా కోట్లాది రూపాయల సబ్సిడీతో గొర్రెలు, పౌల్ట్రీ యూనిట్లను ప్రోత్సహించారని అన్నారు.సొంతింటి కల నెరవేర్చే పీఎం ఆవాస్ యోజన అర్బన్ కింద మొదటి దశలో రూ. 127.33 కోట్లతో 2,762 ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి, రెండో దశలో మరో 547 ఇండ్ల పనులను వేగవంతం చేశారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ పథకాల ద్వారా వందలాది మందికి భారీ సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు అందించి స్వయం ఉపాధికి బాటలు వేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత్ స్కీమ్ ద్వారా పార్కుల అభివృద్ధి, వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ డ్రెయిన్లు, తాగునీటి ప్రాజెక్టులు, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం పనులు రికార్డు స్థాయిలో పూర్తయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్ , గోంగూర వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకంటి వీరభద్రం, రవి రాథోడ్ , బండారి నరేష్ కిసాన్ మోర్చా రవి గౌడ్, బోయినపల్లి సురేష్, కందుల శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుంది

**- తెలుగు సులభతరం “లిపి” సృష్టికర్త**

**- చంద్రగిరి వెంకటేశ్వర్లు ఎంపిపిఎస్ బస్వాపురం**

**ఖమ్మం జూన్ 13 , ప్రభాతవార్త:**




తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుందని, అటువంటి తెలుగును మరింత అర్థవంతంగా సులభతరంగా చేసి ప్రపంచానికి తెలియజేసేందుకు తన వంతు పాత్రగా తెలుగును సరళతరం చేసేందుకు “లిపి“ ని కనుగొన్నట్లు ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం ఎంపిపిఎస్ బస్వాపురం కు చెందిన ఉపాధ్యాయుడు చంద్రగిరి వెంకటేశ్వర్లు వెల్లడించారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఇసుక దిబ్బలపైన, తాళపత్ర గ్రంథములపై, శిల్పాలపైన చెక్కిన ప్రతి సందర్భంలోనూ మన పూర్వీకులు “లిపి” సరళతకు చోటు కల్పిస్తూ వచ్చారు. అలా రేపటి డిజిటల్ యుగపు అవసరాలకు అనుగుణంగా అక్షరాలను సంస్కరిస్తే అనే ఆలోచనతో తెలుగు భాషను తరళతరం చేయడం ద్వారా ఇప్పటి తరం తెలుగును నేర్చుకునేలా చేస్తే తెలుగు వెలుగు ఎప్పటికీ బ్రతికి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థి దశలో ఉన్న వారు తెలుగును నేర్చుకోవడంలో ఎన్ని ఇబ్బందులు పడుచున్నారో మనం గమనిస్తున్నామని, ఇంగ్లీషు భాషను నేర్చుకున్నంత త్వరగా తెలుగును నేర్చుకోవడంలో విఫలం చెందుతున్నారని, దీనికి అతి పెద్ద కారణం ఒత్తులు. ఒత్తులకు ఎటువంటి ప్రాధాన్యత లేకున్నా, ఆ ఒత్తులను గుర్తు పెట్టుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దశలో ఒత్తులను ఉపాక్షర సహిత, హంసగీత ఆధారంగా సంస్కరిస్తే మన తెలుగు మరింత వికసిస్తుందని, శ్రీశ్రీ స్ఫూర్తిగా ముత్యాల్లాంటి తెలుగక్షరాలంటూ లిపి మీద లేనిపోని సెంటిమెంట్ పెట్టుకోవడం మాని, దాన్ని సంస్కరించినట్లయితే తన నిశ్చిత అభిప్రాయంగా ఆయన ప్రపంచ తెలుగు మహాసభ వారు ఈ విషయమై ఆలోచించడం మంచిదని “అనంతం” (1975 సరౌాలో) అనే పుస్తకంలో 196వ పేజీలో ఉటంకించారని గుర్తు చేశారు. దీనిని బట్టి మనం అర్థం చేసుకోవలసింది తెలుగు లిపిని సంస్కరిస్తే కలకాలం తెలుగును భావతరాల వారు సైతం ఆస్వాదిస్తారని, ప్రస్తుతం ఎవ్వరూ తెలుగంకెలను రాసే పరిస్థితిలో లేరాని ,వాటి జాడ దాదాపుగా కనుమరుగై పోయింది. ఈ దుస్థితి తెలుగు లిపికి రాకుండా ఉండాలన్నదే మన అభిప్రాయం అన్నారు.ఒత్తులను ఎలా సంస్కరించవచ్చు అనే దానిపై వివిధ కోణాల్లో తెలుగు లిపిపై దాదాపు 11 సంవత్సరాలుగా కృషి చేసి కొన్ని సవరణలను ప్రతిపాదించడం జరిగింది. దీనిపై ఉస్మానియా యూనివర్సిటీ, రవీంద్రభారతి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీలలో జరిగిన పలు చర్చా కార్యక్రమాలలో పాల్గొని చర్చించడం జరిగింది. దీనికి పలువురు విద్యావేత్తలు, భాషాపండితులు, మేధావులు నన్ను ప్రశంసించడం జరిగింది. కానీ తెలుగు లిపి సంస్కరణకు మరింత ప్రచారం కల్పించాలని, భావితరాలు తెలుగు లిపికి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చానని తెలిపారు. తెలుగు ను బతికించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు**

**జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్న బీఎల్‌వోలు**

**ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలి**

**జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసి మీడియా ప్రతినిధులతో ముఖా ముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం జూన్ 13, ప్రభాతవార్త**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో జర్నలిస్టులకు మంజురై ప్రింట్ అయిన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అందజేశారు. అంతకుముందు మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ఇంటరాక్షన్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2002 నాటి ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయగా జిల్లాలో సుమారు 80 శాతం ఓటర్లు లింక్ అయ్యారని తెలిపారు. ఈ మ్యాపింగ్‌లో సుమారు 30 శాతం అనామలీలు గుర్తించబడగా, వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి ధృవీకరిస్తామని చెప్పారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ అయిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని సూచించారు. ఫారం సమర్పించని పక్షంలో ఓటరు హక్కు కోల్పోయే అవకాశం ఉండవచ్చుని, అందు వల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బీఎల్‌వోకు ఫారం అందించాలని కోరారు. ఇంటి పేర్లు, తండ్రికొడుకు పేర్లలో పోలికలు, వయస్సు వ్యత్యాసాలు తక్కువగా ఉండటం, ఇతర వివరాల్లో తేడాలు వంటి కారణాలతో, పేర్లలో లోపాలు ఉన్నా, ఇంటి పేరు మారినా, వ్యక్తిగత వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నా అనామలీలుగా నమోదయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పోలింగ్ స్టేషన్ పరిధిలోని అనామలీల జాబితాను తీసుకొని సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరమైన పత్రాలు స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరచాలని ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఎన్నికల సంఘం ఆమోదించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. అన్‌మ్యాప్డ్ ఓటర్ల ప్రస్తుత నివాస స్థితి, గ్రామంలో ఉన్నారా లేదా, జీవించి ఉన్నారా, మరణించారా, శాశ్వతంగా వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. 1987 జూలై 1కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్రం అనంతరం ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు కల్పించడం భారతదేశ బలమన్నారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని సూచించారు. ఈ సందర్భంగా రైతు అంశాలపై స్పందిస్తూ, ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని కొంత మేర తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా కాలువల టెయిల్ ఎండ్ ప్రాంతాలు, బోర్‌వెల్ ఆధారిత గ్రామాల్లో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మీడియా ద్వారా ఇట్టి అంశాలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మగుడిలో రుద్రహోమం"

**పాల్వంచ టౌన్, జూన్ 13 ప్రభాతవార్త:**

మాసశివరాత్రిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురంజగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు ఖిఖిరుద్రహోమం" శనివారం ఉదయం ఆలయ ఆవరణలోని యాగశాలలో నిర్వహించారు. మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి, స్వామివారి ఉత్సవమూర్తులను దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి మండపారాధన, గణపతి పూజలు తదితర పూజలు జరిపి అనంతరం రుద్రహోమం నిర్వహించి చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది. ఇట్టి రుద్రహోమంలో ఏడుగురు (7) దంపతులు పాల్గొన్నారు. అనంతరం రుద్రహోమంలో పాల్గొన్న దంపతులకు అర్చకులు ఆశీర్వచనంతో పాటు శేషవస్త్రప్రసాదము అందచేశారు. శనిత్రయోదశి సందర్భంగా ఆలయంలో శనిశ్వరునికి తైలాభిషేకంఖిఖిశ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు శనిత్రయోదశి సందర్భంగా శనిశ్వరునికి తైలాభిషేకం, ఇతర పూజా కార్యక్రమాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు అర్చకులు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా దోసపాటి

**ప్రమాణ స్వీకారం చేసిన ఎస్ కె టి గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరావు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్13**

తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో



తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా ప్రముఖ ఎస్ కె టీ గ్రూప్ సంస్థల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరావు ప్రమాణ స్వీకారం చేశారు. భక్తుల కోసం తిరుమలలో తెలంగాణ భవనం నిర్మాణం చేయదలిచి దాని కోసం చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరవది లక్షి ్మ నారాయణ ఆంధ్ర ప్రదేశ్ రాజకీయవేత్త ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్ చేతుల మీదుగా తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా ఎస్ కె టీ గ్రూప్ సంస్థల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరావు నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా దోసపాటి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా బాధ్యతలను వమ్ము చేయకుండా తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ భక్తుల కొరకు తిరుపతిలో భవన నిర్మాణం చైర్మెన్ గా బాధ్యతలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లాల నుండి ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.



## ఆదర్శ రైతు మధుసూదన్ రావుకు ఉత్తమ రైతు అవార్డు

**కొత్తగూడెం, జూన్ 13 ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం ఆదర్శ రైతు సాయిని మధుసూదన్ రావు కు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం 62వ విశ్వవిద్యాలయ ఫౌండేషన్ డే సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా ఉత్తమ రైతు అవార్డుని అందుకోవడం జరిగింది. సాయిని మధుసూదన్ రావు నాణ్యమైన విత్తనం రైతులకు నేస్తమనే కార్యక్రమాన్ని విజ యవంతంగా చేయడంతో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా విడుదల కాబోయే చిరు ధాన్యం సంచుల్ని అదేవిధంగా నూతన సాంకేతికతను అతను చేస్తూనే మిగతా రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టి భరత్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతును ప్రతిఒక్కరు అభినందిస్తున్నారు.

## ఏజెన్సీ ఎస్సీల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా



**పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13:**

పినపాక ఏజెన్సీ ప్రాంత షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. శనివారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు.

గత ప్రభుత్వ హయాంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు కేటాయించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను జనరల్ కేటగిరీలో కలపడం వల్ల రాజకీయ ప్రాతినిధ్యం దెబ్బతిందని, అలాగే ధరణి పోర్టల్ వల్ల ఎస్సీ రైతులు పంట రుణాలు కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పాయం ఈ సమస్యలపై సీఎంకు లేఖ రాస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఇనుముల వెంకటేశ్వర్లు, సలిగంటి కొమరయ్య, వల్లపాక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న సొమ్ములెక్క..




## నివురుగప్పిన నిప్పులా మొక్కజొన్న రైతాంగం. .

### . పండించిన పంట సొమ్ముకోసం ఎదురుచూపులు. .. తెచ్చిన అప్పులకు పెరుగుతున్న వడ్డీలు.

దమ్మపేట రూరల్ జూన్ 13 ప్రభాతవార్త

:దమ్మపేట మండలంలో కొందరు మొక్కజొన్న రైతుల పరిస్థితి ముందు గొయ్యి వెనుక నుయ్యి అన్నట్టు తయారయ్యింది.లక్షల్లో అప్పులు చేసి పండించిన పంట అధిక దిగుబడి వచ్చిందని ఆనందపడాలో లేక ఆరుగాలం కష్టించి పండించి అమ్మిన పంట సొమ్ములు గత మూడు నెలలు గడిచిన తమ ఖాతాల్లో జమ కాకపోవటంతో బాధపడాలో అర్థంకాని వింత పరిస్థితి మండలంలో నెలకొన్నది.మండలంలో గత ఏడాది వేరుశనగ పంట రైతులకు నష్టం చేకూరటంతో ఈ ఏడాది ఎక్కువ మంది రైతులు వేరుశనగ పంట వదిలి మొక్కజొన్న సాగు చేశారు.అదే అదునుగా భావించిన ఏపీకి చెందిన కంపెనీ సీడ్ కాపీ వెర్షన్(డూప్ కంపెనీ)సీడ్ అందించే ఓ ఆర్గనైజర్ మండలంలో రైతులకు ముందుగానే కొంత పెట్టుబడి సాయం అందించడంతో



మండలంలో భారీగా రైతులు మొక్కజొన్న సాగు చేసేందుకు ముందుకొచ్చారు. సదరు కంపెనీ ఆర్గనైజర్ తరుపున మండలంలో దాదాపు 2500ఎకరాలలో మొక్కజొన్న విత్తనాలను అందించింది ఇది గతేడాది కంటే 1000 ఎకరాలు అదనం అనే చెప్పుకోవాలి.రైతులు సంతోషంగా పంట సేద్యం ప్రారంభించి రాత్రనక పగలనక పంటకు కాపుకాస్తూ సమయానికి పురుగుమందులు పిచికారి చేస్తూ అధిక దిగుబడులు సాధించారు వాస్తవానికి మొక్కజొన్న రైతుల కష్టానికి తగ్గట్టు సదరు కంపెనీ అందించిన విత్తనాలు మంచి దిగుబడినే అందించాయి ఇక్కడివరకు అంత సవ్యంగానే సాగింది ఈ ఏడాది మొక్కజొన్న సాగు ఇక పంట కటింగ్ సమయం నుండి రైతుల కష్టాలు ప్రారంభయ్యాయి. పంట కటింగ్ సమయంలో రైతు కూలీల దొరకక మరోవైపు కూలీలకు పెట్టుబడికి డబ్బులు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డ రైతాంగం బయట దళారుల వద్ద నూటికి 3 రూపాయిల వడ్డీ లక్షల్లో అప్పులు తెచ్చి ఒక్కో ఎకరానికి 20వేలు వరకు చెల్లించి పంటను కటింగ్ చేయించాయి.పంటను తరలించేందుకు సరిపడ సంచులను సైతం ఇవ్వటంలో విఫలం కాగా కటింగ్ చేయించిన పంటను తరలించేందుకు ట్రాన్స్పోటేషన్ లోనూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు చాలా మంది రైతులు తమ సొంత ఖర్చులతో లారీల వద్దకు ట్రాక్టర్ల వద్దకు పంటను తరలించి లారీల్లో లోడు చేయించుకున్నారు.ఇలా ఎన్నోవిగ్నాలను దాటుకొని తరలించిన పంట సొమ్ములు మూడు నెలలు గడుస్తున్న తమ ఖాతాల్లో జమ కాకపోవటంతో ఏంచేయాలో తెలియని పరిస్థితి నెలకొన్నది అటు ఆర్గనైజర్ ను గట్టిగా అడగలేక ఇటు ఎరువుల దూకాలలో తెచ్చి ఎరువుల అప్పులకు ,బయట దళారుల వద్ద తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయని ఎప్పటికీ సొమ్ములు జమ అవుతాయని తమలోతామే ఆవేదన చెందుతున్నారు.

## ఉపాధి హామీ పని జరిగే ప్రదేశాలలో జాగ్రత్తలు తీసుకోవాలి

కారేపల్లి జూన్ 13 ప్రభాతవార్త

ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో సిబ్బంది తప్పనిసరిగా పలు జాగ్రత్తగా తీసుకోవాలని సింగరేణి గ్రామ సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ అన్నారు. సింగరేణి గ్రామం సమీపంలో గల పెద్ద చెరువు యందు శనివారం ఉపాధి హామీ పనులలో 200 మంది కూలీలు పనిచేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో కూలీలకు సర్పంచ్ పాలకవర్గం మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పనిచేసే ప్రదేశాల్లో కూలీలు సేద తీర్చుకునేందుకు టెంటు సౌకర్యం ఉండాలన్నారు. అదేవిధంగా మంచినీరు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా సిబ్బంది చూడాలని సూచించారు. పని ప్రదేశంలో సిబ్బంది చేసిన



ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సొమ్య తండాలో ముత్యాలమ్మ కు బోనాలు సమర్పణ

కారేపల్లి జూన్ 13 ప్రభాతవార్త

సింగరేణి మండలం భాగ్యనగర్ తండా పంచాయతీ పరిధిలో గలసొమ్య తండా గ్రామం నందు శనివారం నాబీశీల బొడ్రాయి ముత్యాలమ్మ తల్లి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలను శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ





చైర్మన్ ధరావత్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు..ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, భక్తి గీతాల నడుమ మహిళలు అ వ ు ్మ ఎా రి కి నైవేద్యాలు సమర్పించి తమ కుటుంబాల శ్రేయస్సు కోసం ఎా ఖ క ౕ ు ౘ ల ు చెల్లించుకున్నారు.అలాగే గ్రామ పెద్దలు, భక్తులు ముత్యాలమ్మ తల్లి మరియు పోతురాజులకు మేకపోతులను బలిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అమ్మవారి కటాక్షంతో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.పంటల సాగు ప్రారంభమయ్యే ఈ కీలక సమయంలో నిర్వహించే బోనాల పండుగ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, గ్రామంపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ హిరాలాల్, ఉపసర్పంచ్ గుగులోత్ భీక్కులాల్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు గూగులోత్ భీముడు నాయక్ , బానోతు రాందాస్,రామచందర్ ,లావుడియా ఈర్యా నాయక్ ,రాజేష్ ,నాగేష్ ,యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



దమ్మపేట రూరల్ జూన్ 13 ప్రభాతవార్త :

ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండలంలో గ్రామపంచాయతీ సర్పంచులకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ప్రతినెల మొదటి తేదీన పారితోషికాలు చెల్లించుటతో పాటు రూ : 18 వేల రూపాయల వేతనం అమలు చేయా లని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఉద్యోగ భద్రత రూ : 50 లక్షల బీమా రిటర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాల ని కోరారు. అలాగే పిఆర్సి ఏరియాస్, సమ్మె కాలం బకాయిలు, పల్స్ పోలియో లెప్రసీ సర్వే పెండింగ్ చెల్లింపులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శారద, శ్రీలత, రాధా, విజయ, వరలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

## న్యాయపోరాటానికి సిఆర్పిలు సిద్ధం కావాలి

దమ్మపేట, జూన్ 13 ప్రభాతవార్త:

సమగ్ర శిక్షలో గత 13 సంవత్సరాలుగా సీఆర్పీల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సీఆర్పీ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పాడ్య నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనేక విద్యా సంవత్సరాలు గడిచినా మా సీఆర్పీల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వాలు మారినా తమ కష్టాలు మారలేదని పేర్కొన్నారు. ఎన్నో ఆశలతో ఉద్యోగంలో చేరిన సీఆర్పీలు ప్రతి ఏడాది నిరాశకు గురవుతున్నారని తెలిపారు. బీఈడీ, టెట్ వంటి అర్హతలు కలిగి ఉన్నప్పటికీ, ఉపాధ్యాయుల స్థాయిలో కాకుండా కంప్యూటర్ నిర్వహణతో పాటు వివిధ పరిపాలనా పనులు చేస్తూ అధిక బాధ్యతలు నిర్వహిస్తున్నామన్నారు. శ్రమకు తగిన వేతనం, ఉద్యోగ భద్రత లభించడం లేదని వాపోయారు. తమ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకపోయిందన్నారు. సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని అమలు చేసి సీఆర్పీలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విద్యా సంవత్సరంలోనైనా తమ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ న్యాయ పోరాటానికి రాష్ట్రంలోని సీఆర్పీలు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొడుగునూరి ప్రమాణ స్వీకారం..



తల్లాడ జూన్ 13 :ప్రభాతవార్త

తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొడుగునురి లక్ష్మారెడ్డి శనివారం స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు సత్తుపల్లి లో జరిగిన ఐదు మండలాల అధ్యక్షులు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మండలం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెల్లగా ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే రాఘ మై దయానంద్ అధ్యక్షుడు నూతి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలని నాయకులు కూడా కలిసికట్టుగా పనిచేసే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు ఒకరినొకరు సన్మానించుకున్నారు

# అక్రమ ఇసుక రవాణాపై వైరా పోలీసుల ఉక్కుపాదం

**వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న ఇసుక మాఫియాపై కఠిన చర్యలు పునరావృత నేరస్తులపై హిస్టరీ షీట్లు, ప్రత్యేక నిఘా ఏర్పాటు**

వైరా టౌన్ జూన్ 13 (ప్రభాతవార్త)




ప్రభుత్వానికి చెందిన సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తవ్వి, రవాణా చేసి, విక్రయించడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తూ వ్యవస్థీకృత నేర కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇసుమాసియాపై వైరా పోలీసులు మరోసారి ఉక్కుపాదం మోపారు. వైరా పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, దొనబండ రీచ్ నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, మైనింగ్‌పర్మిట్లు, ట్రాన్స్పోర్ట్ చలానాలు, ఈవే బిల్లులు లేకుండా సుమారు 25 టన్నుల ఇసుకను అక్రమంగాతరలిస్తున్న ముఠాను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. ఈ కేసులోఖమ్మం జిల్లాకు చెందిన చల్లమల్ల వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు చల్లమల్ల సుమంత్ కుమార్, అలాగే లారీ డ్రైవర్ కొండేటి ఉపేందర్లను అరెస్టు చేశారు. అక్రమ ఇసుక రవాణాకుఉపయోగించిన అశోక్ లేలాండ్ లారీ, ఎస్కార్ట్ వాహనంగా వినియోగించిన మహీంద్రా థార్ కారు, అలాగేఇసుక విక్రయాల కోసం వినియోగిస్తున్న టిప్పర్ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తక్కువ ధరకు ఇసుకను కొనుగోలు చేసి, ఖమ్మం మరియుతెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లుఅంగీకరించారు. నిందితుల నేర చరిత్రను పరిశీలించగా, చల్లమల్ల సుమంత్ కుమార్ పై మొత్తం 12 క్రిమినల్ కేసులు నమోదై ఉండగా, వాటిలో పలు కేసుల్లో శిక్షలు కూడా విధించబడినట్లు గుర్తించబడింది. అదేవిధంగా, చల్లమల్ల వెంకటేశ్వరరావుపై ప్రస్తుత కేసుతో కలిపి మొత్తం 4 కేసులు నమోదైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. గతంలో కూడా అక్రమ ఇసుక రవాణా, దొంగతనం, మోసం తదితర నేరాలలో వీరి ప్రమేయం ఉన్నట్లు నిర్ధారణఅయింది. అలవాటుగా నేరాలకు పాల్పడుతున్న ఇటువంటి వ్యక్తులపై హిస్టరీ షీట్లు ప్రారంభించడం, నిరంతర నిఘాఏర్పాటు చేయడం, అవసరమైతే రౌడీ షీట్లు తెరవడం వంటి కఠిన చర్యలు చేపట్టనున్నట్లు వైరా పోలీసులు స్పష్టం చేశారు. వైరా పోలీసులు హెచ్చరిఅక్రమ ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, కొనుగోలు లేదా విక్రయాలలో పాల్గొనే వ్యక్తులు, వాహనయజమానులు, డ్రైవర్లు, మధ్యవర్తులు లేదా సహకరించే ఎవరైనా చట్టపరమైన చర్యల నుండితప్పించుకోలేరు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే, పర్యావరణ సమతుల్యతను దెబ్బతీసే ఇటువంటి అక్రమకార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, వాహనాలను స్వాధీనం చేసుకోవడం, హిస్టరీ షీట్లు తెరవడం, పునరావృత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం వంటి చర్యలు కచ్చితంగా అమలుచేయబడతాయని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, నిల్వ లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనేపోలీసులకు తెలియజేసి చట్ట పరిరక్షణలో భాగస్వాములు కావాలని వైరా పోలీసులు విజ్ఞప్తి చేశారు. "అక్రమ ఇసుక మాఫియాకు వైరా పోలీసులు స్పష్టమైన హెచ్చరిక చట్టాన్ని ధిక్కరించే వారికి కఠిన శిక్షలుతప్పవు. అక్రమ ఇసుక రవాణా ఏ రూపంలోనైనా సహించబడదు."




## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ముచ్చర్ల సర్పంచ్ లూసి**

కామేపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:



ప్రజలు వర్షాకాలం దృష్ట్యా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ జా టోత్ జాయ్ లూసి కోరారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామం లోని బీసీ కాలనీలో శనివారం రోడ్డుకు ఇరుపక్కల సైడ్ కాలువలు ఏర్పాటు చేశారు. వర్షపు నీరు ఇళ్లల్లోకి వెళ్లకుండా సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి ఆధ్వర్యంలో అట్టి పనులు నిర్వ హించారు. దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**మండలంలో 16వ తేదీన పర్యటించనున్న ఎంపీ ఎమ్మెల్యే**

కారేపల్లి జూన్ 13 ప్రభాతవార్త

సింగరేణి మండలంలో పని అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీ రామ సహాయం రఘురామారెడ్డి లతోపాటు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఈనెల 16వ తేదీన తేదీన శంకుస్థాపనలు చేయనున్నట్లు సమాచారం. మండల పరిధిలోని కమలాపురం చీమల వారి గూడెం మాదారం పేరుపల్లి సూర్య తండా గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్స వం శంకుస్థాపనలు చేయనున్నారు మా తరం గ్రామపంచాయతీలో ఇటీవల డ్రైనేజీ పనులకు 19 లక్షల రూపాయలు మంజూరు కావడంతో ఆ పనుల ప్రారంభంతో పాటు మాదారం గ్రామంలో ఏర్పాటు చేయనున్న విద్యుత్ సబ్స్టేషన్ సిసి రహదారులు పనులతో పాటు రెండు వివోఏ బిల్డింగులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.

## నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

**రజక సంఘం నేత మడిగ సందీప్ డిమాండ్**

కామేపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలో బాలికపై అమానుష దాడికి పాల్పడ్డ నిందితుడిని కఠినంగా శి కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు, రజక సంఘం నేత మడిగ సందీప్ శనివారం డిమాండ్ చేశారు. బాలిక వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలని కోరారు. ఈ ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. 12 ఏళ్ల బాలికపై జరిగిన ఘోరం హృదయ విదారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఇల్లు, చిన్నారికి నెలకు రూ.50,000 పెన్షన్ వచ్చేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. వారికి భద్రతను క ల్పించాలన్నారు. బాధితురాలికి త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుది ట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కా కుండా అన్ని చర్యలు తీసుకోవాలని సందీప్ కోరారు.

### కామేపల్లి లో రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి స్మారక

# నిర్మాణ భవనం అనతి కాలంలోనే ప్రారంభం

**కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వెంకట్ రెడ్డి అభిమానుల సమక్షంలో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులు మీదుగా ప్రారంభోత్సవానికి చర్యలు మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి వెల్లడి**

కామేపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:





కామేపల్లి మండల కేంద్రంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి స్మారక నూతన నిర్మాణ భవన్ ను అనతి కాలంలోనే ప్రారం భించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు లింగాల మాజీ ఎంపీటీసీ సభ్యులు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు ల క్ష్మయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ తెలి పారు. శనివారం కామేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రామ్ రెడ్డి కుటుంబ అభి మానులతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. కామేపల్లి మండలం తో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి శ్రేయోభి లాషులు, అభిమానుల వద్ద పార్టీలకు అతీతంగా వారి పేరు తో విరాళాలు సేకరించి నిర్మాణం చేపట్టి 2020 21 సంవత్సరంలో శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను చేపట్ట డం జరిగిందన్నారు. చివరి కా లంలో ఈ భవనం పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తి కావడానికి అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహాయ సహకారాలతో పూర్తిచేయడం జరిగిందన్నారు. అతి తొందరలోనే ఈ బిల్డింగ్ ను రామ్ రెడ్డి అభిమానుల కోరిక మేరకు ప్రారంభోత్స వం చేయుటకు రామ్ రెడ్డి కుటుంబ సభ్యుల తో పాటు, జిల్లా ముగ్గురు మంత్రులు, ఇ ల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ను ఆహ్వానించి ప్రారంభోత్స వ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని తెలిపా రు. ప్రారంభోత్స వ కార్యక్రమంలో విరాళాలు ఇచ్చిన దాతలు అందరిని ఆహ్వానించి సన్మానిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. త్వరలోనే పెద్దలందరితో చర్చించి భవన ప్రారంభోత్స వ ముహూర్తాన్ని తేదీని నిర్ణ యించి అందరికీ తెలియపరుస్తామని తె లిపారు. ఈ సమావేశంలో మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్డ వేణు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వరి కొల్లు సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకు లు కీసర నరసింహారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ, ఉప సర్పంచ్ రేగళ్ల రాము, మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య, బండి నరసింహారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు, దేవేండ్ల నా గేశ్వరావు, బత్తుల ఉపేందర్, కృష్ణ, బొందల వెంకట్, కన్నెబోయిన శ్రీను, బీసీ నాయకులు చామంతుల విశ్వనాథం, పండితాపురం గ్రామ శాఖ అధ్యక్షులు దిండిగల శబరినాథ్, ఎస్సీ సెల్ నాయకులు కనకపుడి వీరస్వామి, కొనకంచి నాగేశ్వరావు, పాలె నాగేశ్వరావు, పాలకవర్గ సభ్యులు వేలేటి శ్రీను, అజ్మీర అఖిల్, బత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మదన్ లాల్ ఆశయాలను కొనసాగిస్తాం.

## వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి. ఏన్కూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం. బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మనీషా



**.ఏన్కూరు,జూన్ 13, ప్రభాతవార్త:**

వైరా నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బానోతు మదన్ లాల్ ఆశయాలను కొనసాగిస్తామని..ఆయన కు మార్తె బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మనీషా లక్ష్మి స్పష్టం చేశారు.మండల కేంద్రమైన ఏను కూరులో పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో బానోతు మనీ షా లక్ష్మి మాట్లాడుతూ..నియోజకవర్గంలో పార్టీని పటిష్టం చేయడానికి..కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా నని ఆమె అన్నారు.కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను ముందు ఉంటానని..బానోతు మదన్ లాల్ కు వైరా పై ఉ న్న అభిమానాన్ని..అభివృద్ధి ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ధ్యేయమని ఆమె అన్నారు.తన తండ్రి అడుగు జాడ ల్లో నడుస్తూ..వైరా నియోజకవర్గంలోని నాయకులను..కార్యకర్తలను..కలుపుకొని ముందుకు సాగుతానని ఆమె అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల మధ్య ఉంటున్నానని ఆమె అన్నారు.వైరా నియోజకవర్గ అభివృద్ధి చెందిన గ్రామాలు తన తండ్రి బానోతు మదన్ లాల్ ను మర్చిపోరని..ఆయనకు వైరా నియోజకవర్గ అం టే ఎంతో అభిమానం అని..ఆయనను అభిమానించే ప్రతి కార్యకర్త తనను స్వాగతిస్తున్నారని ఆమె అన్నారు.వైరా ని యోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని పటిష్టం చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆమె స్పష్టం చేశారు. దివంగత బానోతు మదన్ లాల్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ముందుకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు.నియోజకవర్గంలోని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను ముందుండి ఆదుకుంటానని..త న తండ్రి ఆశయాల సాధనకు నిరంతర కృషి చేస్తానని ఆమె తెలిపారు.కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణకు భవి ష్యత్తు బీఆర్ఎస్ అని ఆమె అన్నారు. ప్రతి కార్యకర్త గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి..బీఆర్ఎస్ ప్రతిష్టను మరింత ఇనుమడింప జేయడానికి నిరంతరం కృషి చేయాలని ఆమె స్పష్టం చేశారు.నియోజకవర్గంలో పార్టీని క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని..పార్టీ ఆశయ సాధనకు సమిష్టిగా పని చేయాలని ఆమె కోరారు.బీఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అని ఆమె అన్నారు. వైరా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా గత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన..బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని ఆమె స్పష్టం చేశారు.వైరాలో మౌలిక వసతులు..ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటా యించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని ఆమె పేర్కొన్నారు.అనంతరం మేడేపల్లి..రేపల్లెవాడ గ్రామాలలో మనీషా లక్ష్మి విస్తృతంగా పర్యటించారు.గ్రామస్థులను కలుసుకొని వారి యొక్క సాధక బాధలను,యోగ క్షేమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.మేడేపల్లి గ్రామంలో సోడెం తిరుపతయ్య..కోటమ్మ దంపతుల కుమారుడు హరీష్..లావ ణ్య నవ దంపతుల వివాహము మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ వివాహ మహోత్సవానికి బానోతు మనీషా ల క్ష్మి హాజరై నవదంపతులను ఆమె ఆశీర్వదించి..శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన దంపతులు ఒకరినొక్కరు అనున్యంగా జీవించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జార సాంబయ్య,మాజీ సర్పంచ్ భూక్యా విజయ కుమారి,బీఆర్ఎ స్ పార్టీ నాయకులు మల్లెంపాటి మాధవరావు, అజ్మీర రైలు,ఈశ్వర్ నాయక్,చీటి కోటేశ్వ ం ా వు, చిట్ట బో తు ల నరసింహారావు,పుల్లయ్య,నరేష్,వినోద్,గణేశుల బాబు,బుల్లయ్య,భానుమతి,భూక్యా శివ,గౌ డ్ నరసింహారావు,పూనెం వీరబాబు,పూనెం బాలకృష్ణ,పూనెం గోపాల్, పుల్లయ్య, ముత్తయ్య, కిషోర్ బాబు,బండ్ల నరసింహారావు,దావీదు,నరసింహ,తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ బడిని సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున వెల్లడించారు. శనివారం బోదులబండ గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతు నరేందర్ ఆధ్వర్యంలో గ్రామంలో బడిబాట కార్యక్రమంను నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రభుత్వ బడిలో ప్రభుత్వం అందించే సౌకర్యాల గురించి వివరించారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కట్టికోల నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన అందిస్తారని పేర్కొన్నారు. ఉచిత నోట్, పాఠ్య పుస్తకాలు, ఏక రూప వస్త్రాలు. మధ్యాహ్నం భోజనం తో పాటు కూడిన నాణ్యమైన విద్య ను అందిస్తారని తెలిపారు. ప్రవేట్ మోజు లో పడి ప్రభుత్వ విద్య ను నిర్లక్ష్యం చేయవద్దని ఆయన చెప్పారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోదలబండ గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతు నరేందర్, యువజన సంఘాల ప్రతినిధి గుండు మహేష్, గ్రామ పెద్దలు యల్లయ్య, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పైనంపల్లి గ్రామంలో రూ.80 వేలతో మంచి నీటి పంపు ఏర్పాటు

**ఏన్కూరు, జూన్ 13, ప్రభాతవార్త :**



మండల పరిధిలో పైనంపల్లి గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 80,000 వేల రూపా యలతో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి చేతి పంపును సీడీఏ కార్యదర్శి..అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రి స్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఏనోష్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏనోష్ కు మార్ మాట్లాడుతూ..పైనంపల్లి గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు.గ్రామస్తులు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా 80 వేల రూపాయల విలువ గల ఉచిత చేతి పంపును ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల దా హార్తిని తీర్చేందుకుగాను ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితం గా చేతి పంపులను వేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఉచిత మంచినీటి పంపును ఏర్పాటు చేయటం ద్వారా గ్రామస్తు లు సిడిఏ సంస్థకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,దై వ సేవకులు ఎఐసిసి మండల అధ్యక్షులు బి పౌలు,ఆంధ్రేయ,యోహాను,ప్రకాష్,భాష,మహిళల ు పాల్గొన్నారు.

## దారెంట చెత్త మురికి కుప్పలు, దుర్వాసనతో వాహనదారులకు ఇబ్బందులు



**నేలకొండపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:**

ఖమ్మంకోదాడ ప్రధాన రహదారి వెంట పెంట కుప్పలు తీవ్ర దుర్గందం వెదజల్లుతున్నాయి. నేలకొండపల్లి మండలం లోని తిరుమలాపురం గ్రామంలో ఖమ్మంకోదాడ రహదారి వెంట పెంట కుప్పలు కంపు కొడుతున్నాయి. ప్రయాణికులు ఆ రహదారి వెంట వచ్చే పోయే వారు ముక్కు మూసుకుని పోవాల్సిందే. స్థానికులు కూడ అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది. రోడ్డు వెంట పెంట కుప్పలను పెట్టనీయవద్దని, నిబంధనలు ఉల్లంఘించే వారి పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కానీ స్థానిక అధికారులు ఆఆదేశాలు బేఖాతరు చేస్తున్నారు. దీంతో రోడ్ల వెంట పెంట కుప్పలు దర్శనమిస్తున్నాయి. కొందరు ఇంటి వ్యర్థాలు, ప్లాస్టిక్ సంచులు, కుళ్లిపోయిన ఆహార పదార్థాలను రహదారి పక్కనే పడేస్తున్నారు. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే పెంట కుప్పలను తొలిగించి కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

# వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**వైరా టౌన్ జూన్ 13 (ప్రభాతవార్త)**



వైరా మున్సిపాలిటీ ఏడో వార్డులోని బ్రాహ్మణపల్లి లో వోల్టేజ్ సమస్య కారణంగా నూతనంగా ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫర్ ను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ ఏడో వార్డు కౌన్సిలర్ ప్రణతి సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, వైరా మున్సిపాలిటీలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకూరి చలపతిరావు విద్యుత్ శాఖ డి ఈ రమేష్, ఏడి కిరణ్, ఏ ఈ పాలేటి పవన్ సాయి, చెరుకూరి శ్రీను వాసరావు చెరుకూరి శ్రీను చెరుకూరు గోపాల్ రావు,ఎస్కె అక్బర్ షేక్ నబి,విద్యుత్ శాఖ ఫోర్ మెన్ స్థానికులు పాల్గొన్నారు.